నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి..
www.suryaepaper.com

EVENING EDITION
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
సోమవారం
16-02-2026
పేజీలు: 02

# నిజామాబాద్ మేయర్ ఎన్నికలో ట్విస్ట్.. షాకిచ్చిన ఎంపీ అర్వింద్!

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల హడావుడి చివరి దశకు చేరకుంది. నేడు రాష్ట్ర వ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో గెలుపొందిన ప్రజా ప్రతినిధులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ల ఎన్నిక ప్రారంభం కానుంది. వీటితో పాటు మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్‌ల ఎన్నిక జరుగనుంది. ఈ క్రమంలో నిజామాబాద్ మేయర్ ఎన్నికపై ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే ప్రతిపక్షంలో ఉంటామని ప్రకటించిన బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ చివరి నిమిషంలో షాకిచ్చారు. తమ అభ్యర్థి కూడా మేయర్ పోటీలో ఉంటున్నట్లు ప్రకటించారు. ర్మపురి అర్వింద్ ఎక్స్ వేదికగా ఆదివారం రాత్రి ఓ వీడియో విడుదల చేశారు. తాను ఎన్నికల్లో గెలిచి వాళ్లకు డబ్బులు ఇస్తున్నట్లుగా వస్తున్న వార్తలు అవాస్తవమన్నారు. తాము ప్రజా క్షేత్రంలో నిలిచి గెలిచామన్నారు. ఫలితాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. తాను రూ.2 కోట్లు ఇస్తున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని, రెండు రూపాయలు కూడా ఎవరికి ఇవ్వనని చెప్పారు. మేయర్ ఎన్నిక సందర్భంగా తమ పార్టీ అభ్యర్థులకు విప్ జారీ చేసినట్లు అర్వింద్ తెలిపారు. తమ అభ్యర్థులు తమకే ఓటు వేస్తారని చెప్పారు. ముందు ప్రతిపక్షంలో ఉంటామని ప్రకటించిన బీజేపీ, ఇప్పుడు మేయర్ రేసులో నిలవడంపై ఆసక్తి నెలకొంది. నిజామాబాద్ కార్పొరేషన్‌లో మొత్తం 60 డివిజన్‌లు ఉన్నాయి. వీటిలో బీజేపీ 28 స్థానాల్లో గెలుపొందింది. కార్పొరేషన్ పరిధిలో అత్యధిక స్థానాలు గెలుచుకున్న ఏకైక పార్టీగా బీజేపీ నిలిచింది. వీటితో పాటు బీజేపీకి మూడు ఎక్స్ అఫీషియో ఓట్లు ఉన్నాయి. నిజామాబాద్ ఎంపీగా అర్వింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఓట్లతో కలిపి బీజేపీ సంఖ్యా బలం 31కు చేరింది. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ ఈ కార్పొరేషన్‌లో 17 స్థానాలు గెలుచుకుంది. ఎంఐఎం గెలిచిన 14 స్థానాలు కాంగ్రెస్‌కు మద్దతు తెలుపనున్నాయి. మరోవైపు బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఓ అభ్యర్థి కూడా కాంగ్రెస్‌కే జై కొట్టారు. ఇక వీటితో పాటు కాంగ్రెస్‌కు రెండు ఎక్స్ అఫీషియో ఓట్లు ఉన్నాయి. ఎమ్మెల్సీగా



టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రూరల్ ఎమ్మెలే భూపతి రెడ్డిలు ఎక్స్ అఫీషియో ఓటర్లుగా ఉన్నారు. వీటన్నింటితో కలిసి కాంగ్రెస్ సంఖ్యాబలం 34కు చేరుకుంది. ఏ రకంగా చూసినా మేయర్ పీఠం కాంగ్రెస్‌దే అని స్పష్టమవుతోంది. అయితే బీజేపీ పోటీలో నిలవడం వెనుక కారణమేంటి? అన్నది చర్చనీయాంశంగా మారింది. ధర్వపురి అర్వింద్ చివరలో ఏమైనా మ్యాజిక్ చేస్తారా అనేది వేచి చూడాలి.

## ఫిబ్రవరి 22న తానా ప్రపంచ సాహిత్య వేదిక

ఫిబ్రవరి 22న "తానా ప్రపంచ సాహిత్యవేదిక"ను నిర్వహించబోతున్నారు. తెలుగు భాషను పరిరక్షించడమే లక్ష్యంగా 81వ అంతర్జాతీయ వర్చ్ వల్ సమావేశం జరగబోతున్నది. తెలుగు భాషను విశ్వవ్యాప్త చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబోతున్నట్టు తానా నిర్వాహకులు తెలిపారు. ప్రఖ్యాత తెలుగు రచయితలు, కవులు, సాహిత్యప్రేమికులు ఈ సదస్సులో పాల్గొనాలని నిర్వాహకులు సూచించారు. వేదికలో భాగంగా కొత్త రచనలు, కవితలు, వ్యాసాలు చర్చలు పంచుకోవడానికి అవకాశం ఉంటుంది. భారత కాలమానం ప్రకారం ఫిబ్రవరి 22న రాత్రి 8:30 నిమిషాలకు

## అవయవదాత చిన్నారికి అధికారిక లాంఛనాలతో వీడ్కోలు పలికిన కేరళ

కేరళలో అతి పిన్న వయస్కురాలైన అవయవదాత.. 10 నెలల చిన్నారి అలిన్ షెరిన్ అబ్రహంకు రాష్ట్రం కన్నీటి వీడ్కోలు పలికింది. ఐదుగురికి ప్రాణం పోసి తిరిగిరాని లోకాలకు వెళ్లిన ఆ చిన్నారికి ఆదివారం ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ హృదయ విదారక కార్యక్రమానికి వందలాది మంది హాజరై నివాళులర్పించారు. పథనంతిట్ట జిల్లాలోని ఓ చర్చిలో జరిగిన అంత్యక్రియల సందర్భంగా పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. కేంద్ర మంత్రి సురేశ్ గోపి, కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్, ఇతర మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దుఃఖాన్ని దిగమింగుతూ తల్లిదండ్రులు అరుణ్ అబ్రహం, షెరిన్ ఆన్ జాన్ తీసుకున్న నిర్ణయం మానవత్వానికి నిలువుటద్దమని పలువురు కొనియాడారు. ఫిబ్రవరి 5న జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో చిన్నారి అలిన్ తీవ్రంగా గాయపడింది. తల్లి, తాతయ్యలతో కలిసి ప్రయాణిస్తుండగా ఎదురుగా వచ్చిన కారు వారి వాహనాన్ని



ఢీకొట్టింది. కొచ్చిలోని ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆమె ఫిబ్రవరి 12న బ్రెయిన్ డెడ్‌కు గురైనట్లు వైద్యులు ధ్రువీకరించారు. పుట్టెడు దుఃఖంలోనూ ఆ తల్లిదండ్రులు తమ చిన్నారి అవయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. దీంతో అలిన్ కాలేయం, కిడ్నీలు, గుండె కవాటాలు, కళ్లను ఐదుగురికి అమర్చారు. "మాటలకు అందని బాధలోనూ ఆ తల్లిదండ్రులు అవయవదానం చేసి కేరళ స్ఫూర్తిని చాటారు" అని ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రశంసించారు.

## అదరగొట్టిన విండీస్.. టోర్నీ నుంచి నేపాల్ ఔట్

ప్రపంచకప్‌లో రెండు సార్లు చాంపియన్ వెస్టిండీస్ సూపర్-8 దశకు అర్హత సాధించింది. ఆదివారం ముంబైలోని వాంఖెడే వేదికగా నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 9 వికెట్ల తేడాతో భారీ విజయం సాధించి ఈ టోర్నీలో సూపర్-8కు క్వాలిఫై అయిన తొలి జట్టుగా నిలిచింది. విండీస్ ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్ చేసిన నేపాల్.. నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 133 రన్స్ చేసింది. దీపేంద్ర సింగ్ (47 బంతుల్లో 58, 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) మినహా మిగిలినవారంతా క్రీజులో నిలవడానికే తంటాలు పడ్డారు. విండీస్ బౌలర్లలో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' జేసన్ హోల్డర్




(4/27) నాలుగు వికెట్ల ప్రదర్శన చేయగా హోసెన్, ఫోర్డ్, జోసెఫ్, ఛేజ్ చెరో ఒక వికెట్ తీశారు. కరీబియన్ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీసి నేపాల్‌పై ఒత్తిడి పెంచడంతో ఆ జట్టు తక్కువ స్కోరుకే పరిమితమైంది. అనంతరం ఛేదనకు వచ్చిన విండీస్.. కెప్టెన్ షై హోప్ (44 బంతుల్లో 61 నాటౌట్, 5 ఫోర్లు, 3 సిక్స్‌లు), షిమ్రన్ హిట్‌మైర్ (32 బంతుల్లో 46 నాటౌట్ , 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరుపులతో 15.2 ఓవర్లలో లక్ష్యాన్ని పూర్తిచేసింది. గ్రూప్-సీలో భాగంగా లీగ్ దశలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో గెలిచిన వెస్టిండీస్.. 6 పాయింట్లతో సూపర్-8 బెర్తును ఖాయం చేసుకుంది. నేపాల్ మూడింట్లో మూడూ ఓడి రేసు నుంచి నిష్క్రమించింది.



## ఇప్పుడు ఆ ట్రోలర్స్ అందరికీ ఫ్యాన్స్ గట్టి సమాధానం

ఇస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ హను రాఘవపూడి దర్శకత్వంలో 'ఫౌజీ' సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలో గుర్రపు స్వారీ సీక్వెన్స్ చిత్రీకరిస్తుండగా గుర్రం నుంచి అదుపు తప్పి ప్రభాస్ కింద పడ్డారు. చేతులకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ వార్త తెలియగానే ఫ్యాన్స్ ఆందోళన చెందారు, కానీ ఇది చిన్న గాయమేనని, ప్రభాస్ త్వరలోనే కోలుకుని షూటింగ్ కొనసాగిస్తారని చిత్ర యూనిట్ తెలిపింది. దీంతో, అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటనను చూపిస్తూ ఫ్యాన్స్ ట్రోలర్స్‌పై విరుచుకుపడుతున్నారు. "ప్రభాస్ డెడికేషన్ చూడండి. డూప్స్ లేకుండా రిస్కీ సీన్స్ చేస్తున్నాడు. గాయాలు వచ్చినా పట్టించుకోకుండా పని చేస్తున్నాడు. ట్రోలర్స్ ఇప్పుడు ఏం చెబుతారు?" అంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ప్రభాస్ ఒకటి రెండు రోజులు విశ్రాంతి తీసుకుని తిరిగి షూటింగ్‌లో చేరనున్నారు. 'ఫౌజీ'తో పాటు 'స్పిరిట్' వంటి ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసి, కొంత కాలం ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని ప్లాన్ చేస్తున్నారని సమాచారం.

# 'ఉద్యోగి అంటే కట్టుబానిస కాదు': కేరళ హైకోర్టు

ఉద్యోగుల హక్కుల విషయంలో కేరళ హైకోర్టు ఒక చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. ఒక వ్యక్తి తన వ్యక్తిగత లేదా ఇతర కారణాల వల్ల ఉద్యోగానికి రాజీనామా చేసినప్పుడు.. ఆ లేఖను ఆమోదించకుండా అడ్డుకునే హక్కు యాజమాన్యాలకు లేదని కోర్టు స్పష్టం చేసింది. రాజీనామాను ఆమోదించకపోవడం అంటే ఆ ఉద్యోగిని ఒక కట్టు బానిసలా చూడటమేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ తీర్పు కార్పొరేట్‌తో పాటు ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న లక్షలాది మంది ఉద్యోగులకు పెద్ద ఊరటనిచ్చే అంశంగా నిలుస్తోంది..న్యాయమూర్తి తన తీర్పులో భారత రాజ్యాంగంలోని 23వ అధికరణాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. దేశంలో వెట్టిబానిసత్వాన్ని లేదా బలవంతపు చాకిరీని రాజ్యాంగం పూర్తిగా నిషేధించిందని గుర్తు చేశారు. ఒక ఉద్యోగి తన ఇష్ట పూర్వకంగా సంస్థ నుంచి వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నప్పుడు.. ఒప్పందంలో బలమైన చట్టపరమైన షరతులు ఉంటే తప్ప, వారిని బలవంతంగా కొనసాగించడం రాజ్యాంగ విరుద్ధమని కోర్టు ఉద్ఘాటించింది. ఈ కేసులో పిటిషనర్ ఒక ప్రభుత్వ రంగ సంస్థలో సెక్రటరీగా పని చేస్తున్నారు. 2020లో ఆయన తండ్రి మరణించగా.. అప్పటి నుంచి ఆయన తల్లి తీవ్రమైన మానసిక, నాడీ సంబంధిత వ్యాధులతో బాధ పడుతున్నారు. అయితే తల్లిని కంటికి రెప్పలా చూసుకోవాల్సిన బాధ్యత తనపై ఉన్నందున.. తాను చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి, ఇంటికి దగ్గరగా ఉండే మరో పనిని వెతుక్కోవాలని సదరు పిటిషనర్ నిర్ణయించుకున్నారు. ఈక్రమంలనే ఆయన వెంటనే రాజీనామా పత్రాన్ని కూడా కంపెనీకి సమర్పించారు. అయితే సదరు యాజమాన్యం ఆర్థిక కారణాలు, పని ఒత్తిడిని సాకుగా చూపుతూ ఆయన రాజీనామాను తిరస్కరించింది. అంతేకాకుండా 2022 అక్టోబర్ నుంచి ఆయనకు జీతం చెల్లించడం కూడా నిలిపివేసింది. రాజీనామా ఆమోదం పొందితేనే ఆయన మరొక సంస్థలో చేరే అవకాశం ఉండటంతో.. పిటిషనర్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని చివరకు హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ వాదనలను విన్న హైకోర్టు.. సదరు సంస్థపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషనర్ రాజీనామాను వెంటనే ఆమోదించాలని ఆదేశించింది. నిలిపివేసిన జీతం బకాయిలు, గ్రాట్యుటీ, పీఎఫ్ వంటి అన్ని ప్రయోజనాలను లెక్కగట్టి, రెండు నెలల వ్యవధిలోపు అతడికి చెల్లించాలని స్పష్టం చేసింది. ఉద్యోగ నియామక ఒప్పందంలో నిష్క్రమణకు సంబంధించి ఎలాంటి తీవ్రమైన చట్టపరమైన అడ్డంకులు లేనప్పుడు.. యాజమాన్యం మొండిగా వ్యవహరించకూడదని హితవు పలికింది.




## కోఠీ ఏటీఎం కాల్పుల కేసులో మరో అరెస్ట్

హైదరాబాద్‌లో తీవ్ర కలకలం సృష్టించిన కోఠీ ఏటీఎం వద్ద కాల్పుల కేసు (Koti Gun Fire Case)లో పోలీసులు పురోగతి సాధించారు. కాల్పులు జరిపి నగదు దొంగలించిన ఇద్దరు వ్యక్తుల్లో ఒకరిని పోలీసులు నేడు హర్యానాలో పట్టుకున్నారు. మరో నిందితుడి కోసం యూపీ, హర్యానాలో గాలిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే కాల్పులు జరిపిన నిందితులకు ఆశ్రయం ఇచ్చిన పాతబస్తీ వాసిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీళ్లు యూపీకి చెందిన వారుగా భావిస్తున్నారు. గత మూడు నెలల నుంచి దోపిడీలకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ గ్యాంగ్ కేరళకు చెందిన వ్యాపారవేత్తపై కాల్పులు జరిపి రూ.6 లక్షలు దోపిడీ చేశారు.





## గ్లామర్ సెన్సేషన్ బ్యూటీ

సాధారణంగా సినీ ప్రపంచంలో సరైన గుర్తింపు రావడం అంత సులభం కాదు. తక్కువ సమయంలోనే ఓవర్ నైట్ స్టార్ డమ్ తెచ్చుకుని.. తర్వాత అదే క్రేజ్ కొనసాగించిన తారలు చాలా తక్కువ మంది. కానీ కొందరు హీరోయిన్స్ మాత్రం రాత్రికి రాత్రే సెన్సేషన్ అయిపోతుంటారు. ఆ తర్వాత మాత్రం ఇండస్ట్రీలోనే కనిపించకుండా పోతారు. పైన ఫోటోలో కనిపిస్తున్న అమ్మడును గుర్తుపట్టారా.. ? తెలుగులో ఒక్క సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. గ్లామర్ సెన్సేషన్ బ్యూటీగా మారిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత అవకాశాలు రాకపోవడంతో ఇండస్ట్రీలో సైలెంట్ అయ్యింది.పైన ఫోటోలో కనిపిస్తున్న అమ్మడును గుర్తుపట్టారా.. ? తెలుగులో ఒక్క సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. గ్లామర్ సెన్సేషన్ బ్యూటీగా మారిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత అవకాశాలు రాకపోవడంతో ఇండస్ట్రీలో సైలెంట్ అయ్యింది.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM

# కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు శశికళ సన్నాహాలు

తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత నెచ్చెలి, అన్నాడీఎంకే బహిష్కృత నాయకురాలు వీకే శశికళ కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. తన ఆప్తమిత్రురాలి జయంతి రోజైన ఫిబ్రవరి 24న పార్టీ పేరు, జెండా, విధివిధానాలను ప్రకటించే అవకాశం ఉంది. ఈ మేరకు ఆమె తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణపై దృష్టి సారించారు.2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా శశికళ తన వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఇందులో భాగంగా చెన్నైలోని తన నివాసంలో జిల్లా స్థాయి నేతలు, అనుచరులతో వరుసగా సమావేశమవుతున్నారు. ఈ నెల 18వ తేదీ వరకు ఈ చర్చలు కొనసాగనున్నాయి. ఎంజీఆర్, జయలలిత ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుత అన్నాడీఎంకే నాయకత్వం పనిచేయడం లేదని, అందుకే ఎన్నికల బరిలో దిగి మన ఉనికిని చాటాలని మద్దతుదారులు శశికళపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం.ఈ సమావేశాల్లో కొత్త పార్టీని స్థాపించడమా లేక తన సోదరుడు 2018లో రిజిస్టర్ చేసిన 'అన్నా ద్రావిడర్ కళగం' తరఫున అభ్యర్థులను నిలబెట్టడమా అనే అంశాలపై ప్రధానంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, దక్షిణ తమిళనాడులోని సుమారు 40 నియోజకవర్గాలపై దృష్టి సారించినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.అయితే, అక్రమాస్తుల కేసులో శిక్ష పడటంతో శశికళ 2027 వరకు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హురాలు. అయినప్పటికీ, ఆమె ఒక రాజకీయ పార్టీకి నాయకత్వం వహించడానికి చట్టపరంగా ఎలాంటి అడ్డంకులు లేవు. సమావేశాలు ముగిసిన తర్వాత, జయలలిత జయంతికి ముందే శశికళ తన నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.





# కంటి చూపు కోల్పోతున్న ఇమ్రాన్

పాకిస్థాన్ మాజీ ప్రధాని, క్రికెట్ దిగ్గజం ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం విషయంలో పాక్ మాజీ క్రికెటర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జైలులో అనారోగ్యంతో బాధపడుతున్న తమ 'కెప్టెన్'కు తక్షణమే అత్యుత్తమ వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రాజకీయాలను పక్కనపెట్టి, ఒక జాతీయ హీరోగా ఇమ్రాన్‌కు దక్కాల్సిన గౌరవం, వైద్యం అందించాలని వసీం అక్రమ్, వకార్ యూనిస్, షోయబ్ అక్తర్ వంటి మాజీ స్టార్లు సోషల్ మీడియా వేదికగా గళమెత్తారు. అడియాలా జైలులో శిక్ష అనుభవిస్తున్న 73 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్ తన కుడి కంటిలో 85 శాతం చూపును కోల్పోయినట్లు తాజా నివేదికలు వెల్లడించాయి. రక్తం గడ్డకట్టడం వల్ల 'సెంట్రల్ రెటినల్ వీన్ ఆక్లూజన్' అనే తీవ్రమైన సమస్య తలెత్తినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుతం ఆయనకు కేవలం 15 శాతం దృష్టి మాత్రమే మిగిలి ఉందని తెలియడంతో ఆయన అభిమానులు, క్రీడాలోకం దిగ్భ్రాంతికి గురైంది.2023 సెప్టెంబర్ నుంచి ఇమ్రాన్ ఖాన్ జైలులో ఏకాంత నిర్బంధంలో ఉన్నారు. గత ఏడాది అక్టోబర్ నుంచే కంటి సమస్యలతో బాధపడుతున్నా, జైలు అధికారులు నిర్లక్ష్యం చేశారని ఆయన కుటుంబ సభ్యులు, న్యాయవాదులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం పాకిస్థాన్ సుప్రీం కోర్టు దృష్టికి వెళ్లడంతో, కోర్టు ఆదేశాల మేరకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ వార్త తెలియగానే పాక్ క్రికెటర్లు స్పందించారు. "రాజకీయాలను పక్కన పెట్టి చూస్తే.. ఆయన మా జాతీయ హీరో. 1992 ప్రపంచ కప్ గెలిపించారు. క్యాన్సర్ హాస్పిటల్ కట్టించారు. అలాంటి వ్యక్తికి సరైన చికిత్స అందించాలి" అని వకార్ యూనిస్ భావోద్వేగంగా కోరారు. షాహిద్ అఫ్రిది, రమీజ్ రాజా వంటి అనేక మంది మాజీ ఆటగాళ్లు కూడా మానవతా దృక్పథంతో స్పందించి, మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఇమ్రాన్‌ను మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించే అవకాశాలు కనిపిస్తున్నాయి.





# ఎంపీ రేణుకా చౌదరికి సభా హక్కుల ఉల్లంఘన నోటీసు

కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరికి పార్లమెంట్‌లో సభా హక్కుల ఉల్లంఘన నోటీసు జారీ చేశారు. ప్రివిలేజ్ కమిటీ ఈ నెల 23లోగా ఆమె వివరణ ఇవ్వాలని కోరింది. గత శీతాకాల పార్లమెంటు సమావేశంలో రేణుకా చౌదరి కారులో కుక్కను తీసుకురావడంతో వివాదం తలెత్తింది. దీనిపై కొందరు ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు. కుక్క కరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై రేణుకా చౌదరి స్పందిస్తూ లోపల కూర్చున్నవారే కరుస్తారని, కుక్కలు కరవవని వ్యాఖ్యానించారు. ఈ విషయంపై బీజేపీ ఎంపీలు బ్రిజ్లాల్, ఇందు బాలగోస్వామి ఫిర్యాదు చేశారు. దీంతో కుక్కను తీసుకురావడమే కాక, ఎంపీలను అవమానించేలా వ్యాఖ్యలు చేసినందుకు రేణుకా చౌదరికి అధికారిక నోటీసు జారీ చేశారు.



# పాక్‌పై భారత్ ఎనిమిదో విజయం

ఫార్మాట్ ఏదైనా ప్రపంచకప్ టోర్నీల్లో దాయాది పాకిస్థాన్‌కు చుక్కలు చూపెట్టే టీమ్ఇండియా.. ఆ సంప్రదాయాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తూ మరోసారి విజయ దుందుభి మోగించింది. ఇరుజట్ల మధ్య కొలంబో ఆతిథ్యమిచ్చిన గ్రూప్-ఏ మ్యాచ్‌లో భారత్.. 61 పరుగుల తేడాతో చిరకాల ప్రత్యర్థిని మట్టికరిపించి సూపర్-8 బెర్తును ఖరారు చేసుకుంది. అదీగాక ఐసీసీ టీ20 టోర్నీల్లో పాక్‌పై భారత ఆధిపత్యాన్ని 8-1కు పెంచుకుంది.



మ్యాచ్‌లో పాక్ ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా.. ఇషాన్ కిషన్ (40 బంతుల్లో 77, 10 ఫోర్లు, 3 సిక్స్‌లు) మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌కు తోడు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (29 బంతుల్లో 32, 3 ఫోర్లు) నిలకడైన ఆటతో 20 ఓవర్లకు 7 వికెట్లు కోల్పోయి 175 రన్స్ చేసింది. ఛేదనలో భారత బౌలర్ల సమష్టి ప్రదర్శనతో పాక్ 18 ఓవర్లకు 114 రన్స్‌కు తోకముడిచింది. ఉస్మాన్ ఖాన్ (34 బంతుల్లో 44, 6 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్ కాగా షాహిన్ అఫ్రిది (19 బంతుల్లో 23 నాటౌట్, 2 ఫోర్లు, 1 సిక్స్) ఆడకుంటే ఆ జట్టు పరిస్థితి మరీ దారుణంగా ఉండేది. హార్దిక్ (2/16), బుమ్రా (2/17), వరుణ్ (2/17), అక్షర్ (2/29) తలా రెండు వికెట్లు పడగొట్టి పాక్ పనిపట్టారు. ఇషాన్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' దక్కింది.

## హిందూపురంలో దారుణం.. మైనర్ బాలికలపై

# టీడీపీ నేత వికృత చేష్టలు



ఏపీలో జనసేన ఎమ్మెల్యే శ్రీధర్ వ్యవహారం మరుకముందే, ఓ టీడీపీ నేత వికృత చేష్టలు వెలుగులోకి రావడం సంచలనంగా మారింది. ఎమ్మెల్యే బాలకృష్ణ నియోజకవర్గమైన హిందూపురంలో చిలమత్తూరు మండల నేత నాగేంద్ర తీరుపై అనేక విమర్శలు వ్యక్తమవుతున్నాయి. స్కూలుకు వెళ్లే అమాయకపు మైనర్ బాలికలను లక్ష్యంగా చేసుకుని, వారిని ప్రేమ పేరుతో ట్రాప్ చేసి లోబర్చుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిందితుడు బాలికలతో సన్నిహితంగా ఉన్న సమయంలో రహస్యంగా నగ్న వీడియోలు తీసి, ఆ తర్వాత వాటిని చూపించి బెదిరింపులకు పాల్పడుతూ వారిపై లైంగిక దాడికి ఒడిగట్టినట్లు వార్తలు బయటకొచ్చాయి. విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో బాధిత కుటుంబాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాయి. నిందితుడు నాగేంద్ర వీడియో కాల్స్ ద్వారా బాలికలను వేధించడం, అసభ్యకరంగా ప్రవర్తించడం వంటి దృశ్యాలు వెలుగులోకి రావడంతో మండిపడుతున్నాయి. అధికార పార్టీ అండతోనే ఇలాంటి వికృత చేష్టలకు పాల్పడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఒకే విడతలో అకౌంట్లలోకి... రైతు భరోసా డబ్బులు

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల విజయంతో అధికార కాంగ్రెస్ ఫుల్ జోష్‌లో ఉంది. ఇదే ఉత్సాహంలో రైతులకు రైతు భరోసా పంట పెట్టుబడి సాయం అందించేందుకు సర్కార్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అందుకు ముహూర్తం కూడా ఫిక్స్ చేసిందట. ఫిబ్రవరి 17వ తేదీన రైతు భరోసా నిధులు అకౌంట్లో జమ కానున్నట్లు సమాచారం. ఇక గతంలో మాదిరి కాకుండా ఈసారి ప్రభుత్వం ఒకే విడతలో రైతుభరోసా నిధులను విడుదల చేయనున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. ఇప్పటివరకు ఎకరాల చొప్పున డబ్బులు విడుదల చేసేవారు. ముందు ఒకరం, రెండు ఒకరాల వరకు.. ఆ తర్వాత 5 ఎకరాల వరకు.. ఆ తర్వాత 10 ఎకారల వరకు ఇలా విడతల వారీగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేవారు. అయితే ఈ మొత్తం ప్రక్రియ పూర్తయ్యేసరికి 9 రోజుల సమయం పట్టేది. ఈసారి రైతు భరోసా పంట పెట్టుబడికి అన్నదాతలు ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం ఒకే విడతలో రైతుల ఖాతాల్లో డిపాజిట్ చేయనున్నట్లు సమాచారం. ఈ నిర్ణయం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనిలో భాగంగా.. రైతు భరోసా నిధుల విడుదల కోసం రేవంత్ సర్కార్ నిధులను సమీకరించుకుంది. వాస్తవానికి మున్సిపల్ ఎన్నికలకు ముందే రైతు భరోసా పంట పెట్టుబడి సాయం విడుదల చేయాలని భావించారు.

## హైదరాబాద్‌లో భారీగా ఇన్‌స్పెక్టర్ల బదిలీ..

# 63 మందికి కొత్త పోస్టింగ్‌లు

హైదరాబాద్ సిటీ పోలీసు విభాగంలో భారీగా ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేశారు. పరిపాలనా కారణాలతో 63 మంది ఇన్‌స్పెక్టర్లను ట్రాన్స్‌ఫర్ చేశారు. ఈ మేరకు హైదరాబాద్ సిటీ కమిషనర్ జీవో జారీ చేశారు. ఈ మార్పులు తక్షణమే అమలులోకి వస్తాయని తెలిపారు. షల్ బ్రాంచ్‌లో పనిచేస్తున్న పలువురికి స్టేషన్ హౌస్ ఆఫీసర్ హోదాల్లో పోస్టింగులు ఇచ్చారు. టాస్క్ ఫోర్స్, ట్రాఫిక్ బ్రాంచ్, సైబర్ క్రైమ్స్, సీసీఎస్, ఐటీ సెల్, భరోసా సెంటర్, షీ టీమ్, జువెనైల్ బ్యూరో, పీసీఆర్ జోన్‌లకు కూడా పలువురు ఇన్‌స్పెక్టర్లను నియమించారు. అలాగే ప్రస్తుతం సీపీ కార్యాలయంలో 'వెయిటింగ్'లో ఉన్న అధికారులను కూడా వివిధ విభాగాలకు పంపించారు. సంబంధిత అధికారులు వెంటనే రిలీవ్ అయి కొత్త స్థానాల్లో బాధ్యతలు స్వీకరించాలని జీవోలో పేర్కొన్నారు.

# అందాలు ఆరబోస్తున్న మాళవిక మోహనన్

ఏడు పదుల వయసులో కూడా ఇంకా కుర్రాడిలా కనిపించాలని తపన పడుతున్నారు మన సీనియర్ హీరోలు. అక్కినేని నాగార్జున, కాస్త రూటు మార్చి క్యారెక్టర్ వేషాలు వేస్తుంటే, నందమూరి బాలకృష్ణ.. సీనియర్ హీరోల్లో సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఫ్యామిలీ ఆడియెన్స్ పల్స్ పట్టుకున్న విక్టరీ వెంకటేష్, 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీతో బ్లాక్ బస్టర్ కొట్టాడు. అయితే సీనియర్ హీరోల్లో కమ్‌బ్యాక్ కోసం కష్టపడుతున్న హీరో మెగాస్టార్ చిరంజీవి. 'వాల్తేరు వీరయ్య' తర్వాత చిరంజీవి నటించిన 'భోళా శంకర్' ఎపిక్ డిజాస్టర్‌గా నిలిచింది. ఆ తర్వాత చిరూ మొదలెట్టిన 'విశ్వంభర' మూవీ, వాయిదాల మీద వాయిదాలు పడుతూ 2026 ఏడాదికి వెళ్లింది....వెంకీ స్టైల్‌లో తాను కూడా ఫ్యామిలీ ఆడియెన్స్‌ని మెప్పించే కథతో కమ్‌బ్యాక్ ఇవ్వాలని ఆశిస్తున్న చిరంజీవి, అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'మన శంకర వరప్రసాద్ గారు' మూవీ చేస్తున్నాడు. ఇందులో నయనతార హీరోయిన్. 70 ఏళ్ల వయసులో కుర్రాడిలా స్టెప్పులు వేస్తూ కనిపించిన చిరూపై సోషల్ మీడియాలో తీవ్రమైన ట్రోలింగ్ వచ్చింది. ఈ మూవీ తర్వాత శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఓ సినిమా, 'వాల్తేరు వీరయ్య' డైరెక్టర్ కె.ఎస్. బాబీతో మరో సినిమా చేయాల్సి ఉంది.